




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మే 7, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపండి

ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి

ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ
కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి

ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి

కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్--2 సమగ్ర ప్రణాళికను (మిగతా 2వ పేజీలో)

## నా కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందిపెట్టకండి: డీజీపీకి సీఎం రేవంత్ ఆదేశాలు

ప్రజలను రోడ్లపై గంటల తరబడి నిలబెట్టవద్దన్న రేవంత్ రెడ్డి

కాన్వాయ్ వెళ్లే దారితో పాటు
ఎదురుగా వస్తున్న వాహనాలను ఆపేసి ఇబ్బంది పెట్టవద్దన్న సీఎం

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లకు డీజీపీ సూచన

కాన్వాయ్ వెళ్లే సమయంలో
సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించాలన్న డీజీపీ






## “పంట కొంటరా?.. తన్నులు తింటరా?”

కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో కేటీఆర్ విరుచుకుపాటు

రైతు డిక్లరేషన్‌ను ‘బోగస్ పత్రం’గా అభివర్ణన

మక్కల కొనుగోళ్లు చేపట్టకపోతే ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

రైతుల ఆగ్రహం భూకంపంలా మారుతుందని వ్యాఖ్యలు

వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో మండిపడ్డ బీఆర్ఎస్ నేతలు

వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వరంగల్‌లో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం మక్కల కొనుగోళ్లలో విఫలమైతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. “పంట కొంటరా?.. తన్నులు తింటరా?.. నువ్వు తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తరు” అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాలుగేళ్ల క్రితం ఓరుగల్లు గడ్డపై కాంగ్రెస్ ప్రకటించిన

(మిగతా 2వ పేజీలో)

# తమిళనాట సస్పెన్స్ థ్రిల్లర్

గంట గంటకూ మారిన రాజకీయ సమీకరణలు

విజయ్‌కు సీఎం కుర్చీ దక్కకుండా ద్రవిడ పార్టీల అనూహ్య ఎత్తుగడ !

బద్ధవ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పొత్తు !!

అంతా వట్టిమాటలే అంటూ కొట్టేసిన ప్రధాన పార్టీలు



చెన్నై: వందకు పైగా స్థానాల్లో గెలిచిన టీవీకే చీఫ్ విజయ్ మరో డజనుమంది ఎమ్మెల్యేల మద్దతుతో ఖచ్చితంగా సీఎం కుర్చీపై కూర్చుంటారని అంతా భావిస్తున్న వేళ తమిళనాట పెను సంచలనాల పర్వానికి తెరలేచింది. గంట గంటకూ ఊహించని మలుపులతో అధికార పీఠం చివరికి ఎవరి పరమవుతుందో ఎవరూ చెప్పలేని అనూహ్య పరిస్థితి ఏర్పడింది. కలలో కూడా ఊహించనట్లుగా బద్ధ వ్యతిరేక డీఎంకే, అన్నాడీఎంకేలు ఏకమైపోయి సీఎం కుర్చీని తన్నుకుపోతాయన్న వార్త ఇప్పుడు యావత్ తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. బయటి ఎమ్మెల్యేల మద్దతుతో ఎలాగోలా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయొచ్చని గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు ఊహించని పరిణామాలు ఒకదాని వెంట మరోటి వచ్చిపడి ఊపిరాడనివ్వట్లేవు. అధికారమే పరమావధిగా మీ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోబోతున్నాయా అన్న ప్రశ్నకు డీఎంకే, అన్నాడీఎంకేలు ‘లేదు’అనే సమాధానిస్తున్నాయి. కానీ రహస్యంగా రెండు పార్టీల మధ్య విస్తతస్థాయిలో మంతనాలు జరుగుతున్నాయని తమిళనాడు మీడియాలో వార్తలు షికార్లుచేస్తున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకే ఉమ్మడిగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామంటే గవర్నర్ అర్లేకర్ సరేనంటారా

(మిగతా 2వ పేజీలో)



## కేరళ సీఎం పదవిరేసులో ముగ్గురు!

వీడీ సతీశన్‌కు అత్యధిక అవకాశాలు

తాను సీఎం రేసులో ఉన్నానని ధీమాగా చెప్పిన రమేశ్ చెన్నితల

అధిష్ఠానం మెప్పు పొందిన కేసీ వేణుగోపాల్‌కూ చాన్స్



## 9న బెంగాల్‌లో బీజేపీ తొలి సర్కారు

హాజరుకానున్న ప్రధాని మోదీ

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు: కవిత



కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత

ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్

## పాపికొండల యాత్ర నిలిపివేత



పాపికొండల హోరయాత్రకు తాత్కాలిక విరామం

ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా యాత్ర నిలిపివేత

వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామన్న అధికారులు



## అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ ఆక్రోశం

రైతు పేరుతో బీఆర్ఎస్ రాజకీయ డ్రామా చేస్తోందన్న మంత్రి పొంగులేటి

వరంగల్ సభ రైతు సంగ్రామం కాదు.. ‘బీఆర్ఎస్ ఆక్రోశ సభ’ అని విమర్శ

రైతు సంక్షేమాన్ని పదేళ్లు విస్మరించిన వారికే ఇప్పుడు రైతులపై ప్రేమ పుట్టిందా?

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని వెల్లడి

రైతు డిక్లరేషన్ హామీలన్నీ అమలు చేశామన్న మంత్రి

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తులో కూడా అధికారం దక్కదనే భయంతోనే కేటీఆర్ తీవ్ర నిరాశ, అసహనంతో ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతుల పేరుతో రాజకీయ మైలేజీ కోసం బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. వరంగల్‌లో నిర్వహించిన సభను రైతు సంగ్రామ సదస్సుగా ప్రచారం చేయడం పూర్తిగా తప్పుదారి పట్టించడమేనని, అది అసలు రైతుల సభ కాదు.. “బీఆర్ఎస్ ఆక్రోశ సభ” మాత్రమేనని మంత్రి వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమానికి రైతులు రాలేదని, కేవలం (మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ వివక్షపై పోరుకు సిద్ధం కావాలి

### టీడబ్ల్యూజేఎఫ్, జీహెచ్‌జే సొసైటీ ల పిలుపు

కాప్రా, వార్తా మిర్రర్, మే 06: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (జీహెచ్‌జేహెచ్ ఎస్) అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చర్చించేందుకు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన సొసైటీల సమావేశానికి తమ సొసైటీని ఆహ్వానించకపోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఉద్దేశపూర్వకంగానే ఈ సమావేశానికి కేవలం నాలుగు జర్నలిస్టు సొసైటీలను మాత్రమే పిలిచి,తమ సొసైటీని పక్కన పెట్టారని, దీని వెనక కొందరి కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. తమకు రావాల్సిన హక్కులను కాలరాసేందుకే కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ వివక్ష చూపుతున్నారని వారు మండిపడ్డారు. గతంలో కూడా పలు మార్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జరిగిన సొసైటీల సమావేశాలకు కూడా తమ సొసైటీని ఆహ్వానించలేదని వారు ధ్వజమెత్తారు. 2008 లో ఏర్పడిన తమ సొసైటీని విస్మరించడం బాధాకరమని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న 1350 మంది జర్నలిస్టులు తమ సొసైటీ లో సభ్యులుగా ఉన్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమని అన్నారు. తమ సొసైటీ లో సభ్యులుగా ఉన్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరైంది కాదని అన్నారు....ప్రభుత్వ వైఖరిపై యుద్ధం....సచివాలయంలో జరిగిన సమావేశం ఫలితాలను నిశితంగా గమనిస్తున్నామని, అక్కడ తీసుకునే నిర్ణయాల ఆధారంగా తమ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని వారు స్పష్టం చేశారు.తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదనీ, అయితే కొందరు జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల మంత్రికి, అధికారులకు తప్పుడు సమాచారమిచ్చి దూరం పెడుతున్నారని



ఆరోపించారు.తమ సొసైటీ పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే సొసైటీ సభ్యులంతా యుద్ధానికి సిద్ధం కావాలని వారు సభ్యులకు పిలుపునిచ్చారు.కేవలం నాలుగు సొసైటీలకే మంత్రి సమావేశంలో ప్రాధాన్యం ఇవ్వడమనేది పక్షపాతమని,తమను దూరం పెట్టడం వెనుక ఉన్న శక్తుల కుట్రను ఎండగడతామని వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో పక్షపాత ధోరణి సరైంది కాదని, తమ సొసైటీ సభ్యుల ప్రయోజనాల కోసం ఎలాంటి పోరాటానికైనా వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

# గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం

### సామాన్య ప్రజలపై భారం

కాప్రా, వార్త మిర్రర్, మే 6 : భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ లో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ఎస్ బోస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అనేక తప్పుడు వాగ్దానాలు చేస్తూ గ్యాస్ సిలిండర్ పెట్రోల్ ధరలు పెంచబోమని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలు అయిపోయిన వెంటనే కమర్షియల్ సిలిండర్ ధరలను ఎన్నడు లేని విధంగా 993 రూపాయలు పెంచడమే కాకుండా గత ఆరు నెలల కాలంలో ఆరుసార్లు పెంచారని విమర్శించారు. ఉద్యోగాలు లేక చిన్నచిన్న టీ స్టాల్,టిఫిన్ సెంటర్,హోటల్ లు నడుపుకుంటున్న నిరుద్యోగ యువత పై సిలిండర్ల ధరల ప్రభావము పడిందన్నారు. అనేక టీ స్టాళ్ళు టిఫిన్ సెంటర్లు మూతపడ్డాయి, ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు.హోటల్స్ రెస్టారెంట్లలో సిలిండర్ ధర పెరగడం మూలంగా ఆహార పదార్థాల రేట్లను పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పరోక్షంగా ప్రజలపై పన్ను వేయడమే కాకుండా దోచుకోవడమే అని అన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలు మరింతగా పెంచాలని ఆయిల్ సంస్థలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పై ప్రతిపాదనలు పెట్టి ఒత్తిడి చేస్తున్న పరిస్థితిని నెలకొన్నది. కార్పొరేట్ ప్రయోజనాల కోసం దోపిడి వర్గాలకు మరింత లాభాలు చేకూర్చే విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది.పెట్రోల్ డీజిల్ రేట్లు మరింత పెరిగితే అది సామాన్యులపై ప్రభావమే కాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయి. పేద ప్రజలు ,మధ్యతరగతి వర్గాలు కుటుంబం



గడుపుకోలేని పరిస్థితికి నెట్టబడతారు. భారతదేశ పాలకవర్గాలు మన దేశానికి జరుగుతున్న నష్టాన్ని ఇప్పటికైనా గుర్తించి అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకోవాలని అదేవిధంగా ఇరాన్ తో మంచి సంబంధాలు పెంపొందించుకొని ఆయిల్ సరఫరాకు ఏ రకమైన ఆటంకం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన విదేశాంగ విధానంపై ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు, టి. సత్య ప్రసాద్, కే ధర్మేంద్ర, సిపిఐ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు నారా నరసింహ, మేడ్చల్ జిల్లా ఏఐవైఎఫ్ ఎం. శేఖర్ సిపిఐ నాయకులు గంధమల్ల మహేష్, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమితి నాయకులు హర్ష, సురేష్ గుప్తా, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్లో భగ్గుమన్న కాంగ్రెస్ విభేదాలు

### బొంతు పై తిరగబడ్డ సీనియర్ కాంగ్రెస్
### అసలైన కాంగ్రెస్ నాయకుల పై వివక్ష
### అవినీతిపరులు,అవకాశవాదులకు పెద్దపీట
### పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కు వినతి
### చర్లపల్లిలో బొంతు శ్రీదేవి ఒంటెద్దు పొగడ

కాప్రా, వార్తా మిర్రర్, మే 6 : కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోడ్డున పడ్డాయి. బుధవారం చర్లపల్లి లోని ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొందరు పత్రికా సమావేశం నిర్వహించారు. తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తాజా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఒంటెద్దు పోకడల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిశీలకులు మీనాక్షి నటరాజన్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. చర్లపల్లి డివిజన్లో తమ పట్ల జరుగుతున్న వివక్షను నియోజకవర్గ ఇన్చార్జి మందుమల్ల పరమేశ్వర్ రెడ్డి తీసుకువెళ్లామని వారు చెప్పుకొచ్చారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మందుమల్ల పరమేశ్వర్ రెడ్డి ఓటమికి పనిచేసిన బొంతు శ్రీదేవి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి తమపై పెత్తనం చెలాయించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అమాయక ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తికి డివిజన్ ప్రెసిడెంట్ అంటగట్టాలని చూస్తున్నారని వారు నిలదీశారు. పార్టీలో మూడు సంవత్సరాల పైగా కొనసాగిన వాళ్లకే పదవులు ఇవ్వాలన్న రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్ లేఖను వారు ప్రెస్ మీట్ లో ప్రదర్శించారు. చర్లపల్లి డివిజన్లో సీనియర్ కాంగ్రెస్ పట్ల జరుగుతున్న తీరును పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే గాంధీభవన్లో ఆందోళన చేపడుతామని, ధర్నా



చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పాలనలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశామని అయినప్పటికీ తమను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. అవకాశవాద రాజకీయాలను చేస్తూ నాడు టిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి పెత్తనం చలాయించడమే కాకుండా వాళ్ళ అనుచరులకే పదవులు అంట కట్టాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. అధిష్టానం తమ సమస్యలను గుర్తించకపోతే చర్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోతుందని, బొంతు శ్రీదేవి కి వ్యతిరేకంగా పనిచేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు, గడ్డం యాదగిరి గౌడ్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్, నిరజా రెడ్డి, బాలయ్య గౌడ్, వంశీ, ఆనంద్ రాజు గౌడ్, సర్వరాజ్, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, ప్రేమ్ కుమార్, బిక్షపతి, ముస్తాక్, కె.వి.ఎల్.ఎన్ రావు, లతీఫ్, స్వామి రాజు, డప్పు గణేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలి

### రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది
### రైతు ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం
### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

ఎల్బీనగర్ 6 మే :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఉదయం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో రైతు వారం సందర్భంగా ప్రభుత్వ పథకాలు వాటి అమలు గురుంచి అవగాహన కార్యక్రమశీ పాలకవర్గం ఏర్పాటు చేసింది. అనంతరం ఉత్తమ పండ్ల రైతులను గుర్తించి పాలకవర్గం అభినందించింది.ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో వారిని అందు కోవడంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు...రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు...రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి రైతుల మద్దతు ఉందని అన్నారు. సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రేస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకుందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రైతు బరోసా ద్వారా విడతల వారీగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రైతు అభివృద్ధి సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని



చెప్పారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి,...సభ్యులు బండి మధుసూదన్ రావు,. ...మచ్చేందర్ రెడ్డి, ...రఘుపతి రెడ్డి, ...నర్సింహా, అంజయ్య తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస తో పాటు అధికారులు సిబ్బంది...మార్కెట్ కి వచ్చే రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన హేమాద్రి శ్రీ వేంకటేశ్వర ప్రతిష్ఠా మహోత్సవం



కీసర, వార్తా మిర్రర్, మే 6 : రాంపల్లి దాయర లో వేల సంవత్సరాల క్రితం వెంకులోని గుట్టలో స్వయంభుగా వెలసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంబమైంది. వెంకులోని గుట్టలో కొలువుదీరుతున్న ఆ వేంకటేశ్వరుని వైభవం అద్భుతం, అనిర్వచనీయం.జగత్ కళ్యాణ చక్రవర్తికి, వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా జరిగే నూతనాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఇది.లోక కల్యాణం కోసం శాస్త్రోక్తమైన క్రతువులతో సాగే ఈ వేడుకలో బుధవారంమంగళప్రదమైన పుణ్యాహవచనం, అంకురార్పణం తో మొదలైంది.శ్రీ విష్వక్సేనుల వారి అర్చన, దివ్యమైన యాగశాల ప్రవేశం.భక్తిభావంతో సాగే దేవతా హోమములు, పంచగవ్య - క్షీరాధివాసములు.ప్రభుత బలి ప్రదానం,శయనాధివాసం.మహోన్నతమైన యంత్ర-బింబ స్థాపన. కనులపండువగా సాగే శ్రీవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కొనసాగుతుంది.హేమాద్రి వాసుని ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని దేవాలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఈ దివ్య క్రతువులను వీక్షించి, గోవిందుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ("జనాగ్రహ సభ") విజయవంతం చేద్దాం

### కమలం పువ్వు గుర్తు చిత్రించిన ఆంగోత్ కృష్ణ నాయక్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

హైదరాబాద్ లోని గ్రౌండ్లో ఈనెల 10న బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనాగ్రహ సభను విజయవంతం చేయాలని మహేశ్వరం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ వాల్ పై కమలం పువ్వు గుర్తు వేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రధాని నరేంద్ర మోడీ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై "జనాగ్రహ సభ" విజయవంతం చేయాలని కోరారు

## మోడీ సభ విజయవంతం చేద్దాం: నాగేశ్వర్ రెడ్డి పిలుపు



సికింద్రాబాద్, వార్త మిర్రర్, మే 6: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడు కాందాడి నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం సికింద్రాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోడీ హైదరాబాద్‌కు రావడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించనున్నారని చెప్పారు. ఈ సభను భారీగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు నాగేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.......ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్మే 10 మధ్యాహ్నం 1:10 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరుమధ్యాహ్నం 2:20 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు.2:30 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ వద్ద వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవాలుఅనంతరం హెలికాప్టర్‌లో ఎXుజుజ జ€ఎ కి ప్రయాణంసాయంత్రం 3:45 నుంచి 4:15 వరకు సాయి సింధు హాస్పిటల్ ప్రారంభోత్సవం4:40 గంటలకు తిరిగి బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ చేరిక5:30 గంటలకు పరేడ్ గ్రౌండ్‌కు చేరికసాయంత్రం 6:30 వరకు బహిరంగ సభలో పాల్గొనడం 6:45 గంటలకు జామ్‌నగర్‌కు బయలుదేరుతారాని పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదలైందని నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.



## ఈదులకుంట చెరువు కబ్జాపై సీపీఐ ఆందోళన....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి మండలం కానామెట్టు గ్రామ పరిధిలోని ఈదులకుంట చెరువుపై జరుగుతున్న అక్రమ కబ్జాలు, నిర్మాణాలపై సీపీఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును ఆక్రమించి సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న ఎస్వీఎన్ కన్స్ట్రక్షన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఆరు ఎకరాలు ఐదు కుంటల విస్తీర్ణంలో ఉన్న చెరువును రక్షించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు హెచ్చరించారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈ.రామకృష్ణ, కే.చందు యాదవ్, తుప్పాకుల రాములు, జెట్టి శ్రీనివాస్‌తో పాటు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో రైతు అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 6

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక రైతు వారం లో భాగంగా జగిత్యాల జిల్లా సహకార శాఖ, రాయికల్ మండల సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు అల్లిపూర్ రైతు వేదిక యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, బ్యాంకుల ద్వారా లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ పంట రుణాలు, సహకార సంఘాలు, ఎఫ్.పి.ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి ఏంబారి గౌతమి వెంకటేష్, సంఘ అధ్యక్షులు రాజలింగం, శ్రీ ఏ. సాయి కుమార్ గౌడ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, కేడీసీసీ బ్యాంక్ జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీ మోహిజ్ పాషా, రాయికల్ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ, హార్టికల్చర్ ఆఫీసర్ స్వాతి, ఏఈఓ సతీష్, సంఘ కార్యదర్శులు ఉపేందర్ రావు, రవికుమార్, రమేష్ తిరుపతి, సంఘ సిబ్బంది అధికారులు, రైతులు, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## ఎవరా గూఢచారి?



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ‘డెవిల్’. ‘ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్’ ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ ‘ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం’ అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

## విద్యార్థిగా సూర్య



తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం ‘కంగువ’లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో ‘ఆకాశం నీ హద్దురా’ వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా కనిపిస్తారని సమాచారం.

## ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. ‘షేర్షా’ చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల ‘కాఫీ విత్ కరణ్’ షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ ‘సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని ‘షేర్షా’ సినిమాలోని ‘ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ’ (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది’ అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

## కేరళలో గుంటూరుకారం



మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ‘గుంటూరు కారం’ చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ ‘ధమ్ మసాలా’ సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల